# మెదడుకు పదును



# స్టూడెంట్ లెటర్ రైటింగ్



# మెదడుకు పదును

అక్షర

సరస్వతి పబ్లికేషన్
అరండల్ పేట,
విజయవాడ - 520 002

# మెదడుకు పదును

1. వర్షం వస్తే కప్ప ఏం చేస్తుంది?

   **తడుస్తుంది.**

2. హైదరాబాద్ లోని సింహం ఎక్కడ నిద్రపోతుంది?

   **దానికి ఎక్కడ ఇష్టమనిపిస్తే అక్కడ.**

3. మనిషికి ఎన్నికాళ్ళు ?

   **4. రెండు కాళ్ళు, రెండు మోకాళ్ళు**

4. అక్బర్ ఏ యుద్ధంలో మరణించాడు.

   **ఆఖరియుద్ధంలో !**

5. ఏవి ఎక్కువగా వస్తే మనిషి ఛస్తాడు?

   **పుట్టిన రోజులు**

6. క్రింద పడేసిన గుండుసూది వెతక్కపోయినా ఎప్పుడు దొరుకుతుంది?

   **కాళ్ళకి చెప్పులు లేనప్పుడు.**

44. రూపం వున్నా హృదయం లేనిది?

**రాయి**

45. రైతుకు అతిముఖ్యమైనది?

**వర్షం**

46. త్రిభుజానికి 3 సైడ్స్ వుంటాయి. చతుర్భుజానికి 4 సైడ్స్ వుంటాయి. మరి వృత్తానికి ఎన్ని సైడ్స్ వుంటాయి?

**2 సైడ్స్ వుంటాయి. ఇన్‌సైడ్, అవుట్‌సైడ్**

47. రెక్కలున్న రాయి పేరేమిటి?

**పావురాయి**

48. కూతపెట్టే రాయి పేరేమిటి?

**కీచురాయి**

49. ఎలుకలను పాములెంతో ఇష్టంగా తింటాయి కదా. మరి ఎలుకలను తినని పాము పేరేంటో చెప్పగలరా?

**వానపాము**

50. బ్రతికుండగానే బ్రతుకు తెరువుకోసం గోతిలో కూర్చునే దెవరు?

**సాలెవాడు. మగ్గం నేసేటప్పుడు గుంటలోనే కూర్చోవాలి కదా!**

51. ముందుకే తప్ప వెనక్కి పోనిది ఏది?

**బాణం**

52. ఆలోచించే కొద్దీ తరిగిపోయేది ఏది?

**కాలం**

89. ఎవరూ తినలేని పాన్ ఏది?

**జపాన్**

90. అరిచే కాయ ఏది?

**వాగుడుకాయ**

91. ఎవరూ తినలేని ద్రాక్ష ఏది?

**రుద్రాక్ష**

92. స్ట్రాతో త్రాగే టీ పేరేమిటి?

**ఫ్రూటీ**

93. మాట్లాడే కాలు పేరేమిటి?

**ట్రంకాలు**

94. ఎవరూ ఇష్టపడని నారి?

**పిసినారి**

95. వేలికి పెట్టుకోలేని రింగ్ ఏది?

**స్టీరింగ్**

96. ప్రయాణించలేని రూటు ఏది?

**బీటు రూట్**

97. తల్లో పెట్టుకోలేని ఫ్లవర్ ఏది?

**కాలీఫ్లవర్**

98. కూతపెట్టుకోలేని కోడి ఏది?

**పకోడి**

187. నా కంప్యూటర్ గదిలో ఎప్పుడు పిల్లికూర్చునే వుంటుందెందుకు?

**అక్కడ మౌసు వుంటుంది కనుక**

188. మొరిగే కుక్క కరవదు ఎందుకని?

**అరిచి అరిచి తన శక్తి అటకెక్కించేస్తుంది కనుక**

189. ప్రపంచంలో కల్తీ లేని సరుకు ఏది?

**అణుబాంబు**

190. మన బట్టలపై నాట్యమాడే స్త్రీ  ఎవరు?

**ఇస్త్రీ**

191. భూమి ఎలా వుంది?

**గందరగోళంగా వుంది.**

192. లెక్కల్లో కన్పించని భిన్నం ఏది?

**చిన్నాభిన్నం**

193. చిన్నపిల్ల వల్ల ఇంటికి వెలుగు వస్తుందా?

**తప్పకుండా ! వేసిన లైట్లను ఆర్పేది వాళ్ళే కదా!**

194. తల్లికన్నా ప్రేమగా మన తలను దువ్వే దెవరు?

**సెలూన్ బార్బర్**

195. కళ్ళనేగాక మెదడును కూడా చెడగొట్టే వస్తువు ఏది?

T.V

196. మీతో జవాబును చెప్పించుకునేదేమిటి?

**ప్రశ్న**

259. మూటగా కట్టడానికి పనికి రాని బేలు ఏది?

**తాబేలు**

260. అడిగిన ప్రతీ ఒక్కరికీ ఉచితంగా ఇచ్చేదేమిటి?

**సలహా**

261. అట్లా పోయే పిట్లన్నీ అంతగన్నా అందులో సగం?

**20+10=30**

262. ఆకాశంలో ఎగిరే రాయి ఏది?

**పావురాయి**

263. తరగతిలో కనిపించని పటం ఏది?

**గాలిపటం**

264. ఆకు తీస్తే భోజనం చేస్తాం. ఏమిటా ఆకు?

**కరివేపాకు**

265. ఆకుల్లేకుండా ప్రాకే తీగ ఏది?

**కరెంట్ తీగ**

266. 7 కొమ్ములున్న ప్రాణి ఏది?

**కోడిపుంజు**

267. వర్షం వచ్చినా పనికిరాని గొడుగు ఏది?

**పుట్టగొడుగు**

268. అమ్మకాని అమ్మ?

**పంతులమ్మ**

# STUDENT LETTER WRITING

*An Excellent Letter Writings*

# స్టూడెంట్ లెటర్ రైటింగ్

సరస్వతి



సరస్వతి పబ్లికేషన్

అరండల్ పేట, విజయవాడ - 520 002

# 1. LEAVE LETTER TO THE CLASS TEACHER

To
The Class Teacher,
VII Class 'C' Section,
Z.P. High School,
Kalanagar,
Vijayawada.

Vijayawada,
Dt: ..............

Respected Sir,

I request you Sir, to kindly sanction my leave of absence for 3 days. as I am suffering from fever. On the advise of our family doctor to take bed' rest, I am to apply for leave.

Kindly grant leave as requested' The leave period will be from ..................... to......................

Thanking you Sir,

Yours obedient student,

# క్లాస్ టీచరుకు శెలవు దరఖాస్తు

ది క్లాస్ టీచర్,
7వ తరగతి
జిల్లా పరిషత్ పాఠశాల
కళానగర్, విజయవాడ

విజయవాడ,
ది............

గౌరవనీయులైన క్లాస్ టీచర్ గారికి

నేను జ్వరంతో బాధపడుతున్నాను. డాక్టరు గారు విశ్రాంతి తీసుకోవలసిందిగా సలహా యిచ్చారు. అందువల్ల తమరు దయతో నాకు మూడు రోజుల పాటు శలవు అనుమతించ ప్రార్థన. శలవు ది...........................నుండి ది.......................... వరకు.

మీ విధేయ విద్యార్థి
పేరు
రోల్ నెం................ సెక్షన్ 7/

# విహారయాత్రలో పాల్గొనడం కోసం తండ్రికి ఉత్తరం

విజయవాడ

తేది. .............

ప్రియమైన నాన్నగారికి,

నేను యిక్కడ క్షేమం. మీరు క్షేమమని తలుస్తాను. మా పాఠశాల ఉపాధ్యాయులు విశాఖపట్నం, సింహాచలం, అరకలోయ విహారయాత్రకు నిర్ణయించారు. మొత్తం 4 నుండి 5 రోజుల వరకూ ఈ యాత్ర వుంటుంది. దయచేసి నన్ను కూడా తోటి విద్యార్థులతో విహారయాత్రకు పంపమని కోరుతున్నాను.

విహార యాత్రలు నూతన ప్రదేశాలు, వ్యక్తులతో పరిచయానికి, అనుభవానికి బాగా ఉపయోగమని నువ్వు చెప్పావు కదా ! ఈ విహారయాత్ర నాకు చూసిన ప్రదేశాల పట్ల విజ్ఞానాన్ని పెంపొందిస్తుంది. భవిష్యత్తులో తీపి గుర్తుగా వుండటం కోసం డైరీ కూడా వ్రాద్దామనుకుంటున్నాను.

విశాఖపట్నంలో మేము హిందుస్థాన్ ఓడ నిర్మాణ స్థలం, ఉక్కు పరిశ్రమ, ఆంధ్రా విశ్వవిద్యాలయం, ఇంకా సముద్రతీరం కూడా చూస్తాం. వరాహనరసింహుని ఆశీస్సులు కూడా కోరుకుంటాము.

అరకులోయ వైపు రైలు ప్రయాణాన్ని ఎంతో ఆనందిస్తాము. అక్కడ నివసించే జానపదుల జీవన విధానాన్ని అర్థం చేసుకోగల్గుతాం.

ఈ ప్రయోజనాలన్నీ దృష్టిలో వుంచుకుని నాకు రు. 500/- డ్రాఫ్ట్ పంపమని అర్థిస్తున్నాను. ఈ రుసుముతో నేను విహారయాత్రలో పాల్గొనగల్గుతాను. మీ ఆశీస్సుల కోసం ఎదురు చూస్తూ.

అభినందనలతో

మీ కుమారుడు

ఎ. అనిల్‌కుమార్

## 12. LETTER TO FRIEND INVITING HIM TO VISIT HYDERABAD.

Place......

Dt...........

My Dear Friend,

I am doing well and wish the same with you. I am expecting a good rank in S.S.C public Examination I also believe you shall be with me with a high rank.

This letter to you in particular is, to request you to spend some of your summance holidays with me here at Hyderabad.

Hope you will accept my invitation with pleasure.

# పాఠశాల వార్షికోత్సవం గురించి మిత్రునికి లేఖ

తేది. .............

ప్రియమైన శ్రీను,

ఈ మధ్య నీ నుండి జాబు లేదు. నీ మౌనానికి కారణం తెలీదు. నీ ఆరోగ్యం బాగుందనీ, సాంస్కృతిక కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నావనీ ఆశిస్తున్నాను.

మేము మా పాఠశాల వార్షికోత్సవాన్ని ఆనందభరితంగా జరుపుకున్నాం. వార్షికోత్సవం ఎలా జరిగిందో నీకిప్పుడు విపులంగా చెబుతాను.

పాఠశాల వార్షికోత్సవం 'వందేమాతరం' ప్రార్థనా గీతంతో మొదలయ్యింది. సభకు అధ్యక్షులుగా మా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులు పాల్గొన్నారు. జీవితంలో అప్రమత్తంగా వుండాలనీ, పోటీ స్ఫూర్తితో చదవాలనీ, క్రీడలూ యితర అంశాలలో చురుకుగా పాల్గొనాలనీ ముఖ్య అతిథి విద్యార్థులకు సలహా యిచ్చారు. ప్రధానోపాధ్యాయులు చదువులో ప్రథమ శ్రేణిలో నిల్చిన విద్యార్థులను మెచ్చుకుని భవిష్యత్తులో కూడా యిదే స్ఫూర్తి కల్గివుండాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో దేశభక్తిని ఉద్బోధిస్తూ విద్యార్థినీ విద్యార్థులు పాడిన దేశ భక్తి గీతాలను ముఖ్య అతిథి ఎంతో మెచ్చు కున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను యితివృత్తంగా తీసుకుని మేమొక నాటిక ప్రదర్శించాం.

ఉదయం జరిగిన పరుగు పోటీల్లో, క్రీడల్లో గెలుపొందిన వారికీ, సాంస్కృతిక పోటీల్లో గెల్చిన వారికీ జ్ఞాపికలు బహూకరించబడ్డాయి. "జనగణమన" గీతాలాపనతో సంతోష భరిత వాతావరణంలో పాఠశాల వార్షికోత్సవం ముగిసింది.

ఈ సంగతులు నీకు సుఖసంతోషాలు కల్గిస్తాయని ఆశిస్తాను. నీ చదువు, వ్యాపకాలు యింకా అన్ని సంగతులతో ఉత్తరం రాస్తావని నమ్ముతున్నాను.

తిరుగుటపాకై ఎదురుచూస్తూ

నీ ప్రియ మిత్రుడు

రామ్ ప్రసాద్

## 14. LETTER TO A FRINED ABOUT CULTIVATING GOOD HABITS

Vijayawada,
Dt...............

My Dear Venkat,

Safe and same with you. I do like to write to you about cultivating good habits. 'child is the father of the man', a very famous proverb says. Hence, it is essential to cultivate good habits during childhood itself as they are part of our lives.

# నీ అలవాట్లు, ఇష్టాల గురించి మిత్రురాలికి ఉత్తరము

విజయవాడ

తేది. ..............

ప్రియమైన ఉషకు,

నేను క్షేమము నీవు కులాసా అని తలుస్తాను. నా ఇష్టాలు, అలవాట్లు నీతో ముచ్చటించదలిచాను. అందుకే ఈ ఉత్తరం.

నాకు అన్నిటికన్నా ఇష్టమైన అలవాటు స్టాంపులు సేకరించటం. నేను వివిధ దేశాలకు సంబంధించిన 500 పైగా స్టాంపులు సేకరించాను. ఈ విషయంలో మా నాన్న నాకు బాగా సహకరించారు. పుస్తకాలు చదవటం నా మరొక అలవాటు. విద్యా స్థాయిలో తెలుగు, హిందీ, ఇంగ్లీషులో ప్రముఖుల యొక్క జీవిత చరిత్రలు, వారు రాసిన ఉత్తరాలు ఎక్కువగా ఉన్నాయి. పండిట్ నెహ్రూ గారి “లెటర్ టు ఇందిర” అనే పుస్తకం చాలా ప్రసిద్ధమైనది. దానిలో విజ్ఞానము, ప్రపంచపు విస్తరణ, మార్పు, చరిత్ర ఇవన్నీ విశద పరిచి వున్నది. నీవు కూడా ఇలాంటి మంచి పుస్తకాలను చదువుతావని ఆశిస్తున్నాను.

ఈ సారి మనము కలుసుకున్నప్పుడు నేను సేకరించిన స్టాంపులు, పుస్తకాలు చూపిస్తాను. మరిన్ని విషయాలు విపులంగా మాట్లాడుకుందాం.

నీ ప్రియ స్నేహితురాలు,

రేణుక

## 26. LETTER THANKING YOUR FRIEND THANKING HIM FOR EXTENDING HOSPITALITY WHEN YOU ARE WITH HIM

Vijayawada,

Dt................

My Dear friend Bharath,

I am safe and wish the same with you, your parents, your brother and sister.

Let me thank you at the out-set before I write few lines to you. I felt very happy when I am with you. The hospitality your family shown to me is always memorable. You are fortunate to be one the member of such a good family. Who treat their guests as their own kith and kin.

I do wish to resiprocate your warmest welcome some day or other. when

# కళాశాల వార్షికోత్సవం గురించి స్నేహితునికి లేఖ

విజయవాడ

తేది. ..............

ప్రియమైన శ్రీరామ్‌కి,

ఇక్కడ నేను క్షేమం. అక్కడ నువ్వు క్షేమమని తలుస్తాను. నువ్వు పరీక్షలకు బాగా చదువుతున్నావని ఆశిస్తాను.

ఈ సంవత్సరం మా కళాశాల వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నీవు లేకపోవడాన్ని నేను వెలితిగా భావించాను.

ప్రఖ్యాత సినీ నేపథ్య గాయకుడు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం ఆ రోజు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించే ముందు "మహాగణపతిం" అనే ప్రార్థన ఆలపించారు.

నువ్వు నమ్మినా నమ్మకపోయినా అతని గానం మృదు మధురం, చక్కగా చదువుకోవాలని ఆయన విద్యార్థులకు సలహాయిచ్చారు. ఆయన తన ప్రసంగంలోను, ప్రవర్తనలోనూ కూడా హుందాతనాన్ని ప్రదర్శించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చడం కోసం చదువులో ఉన్నత శ్రేణిలో నిలవాలని ఆయన చెప్పారు.

ముఖ్య అతిధికి ప్రిన్సిపాల్ గారు ధన్యవాదాలు తెలిపిన తర్వాత క్విజ్, వ్యాస రచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందచేయబడ్డాయి.

నేను వ్యాసరచనలో ప్రధముడుగా గెలిచినందున నాకు ఒక జ్ఞాపిక బహుకరింపబడింది. వ్యాసరచనలో "ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య సంబంధాలు" అనే అంశం ఇచ్చారు.

బహుమతి ప్రదానం పూర్తయిన తర్వాత మా విద్యార్థులు ఆచార్య ఆత్రేయ రాసిన "ఈనాడు" అనే నాటకాన్ని ప్రదర్శించారు. నటీ నటులందరినీ ముఖ్య అతిథితో సహా అందరూ అభినందించారు.

మరిన్ని వివరాలు వచ్చే ఉత్తరంలో.

నీ ప్రియ స్నేహితుడు

రఘు

# పాఠ్య పుస్తకముల కొరత పై "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" వార్తా పత్రిక సంపాదకునికి లేఖ

విజయవాడ
తేది. ..............

ఎడిటర్,
ఇండియన్ ఎక్స్‌ప్రెస్,
టాంక్‌బండ్ క్రింది రోడ్డు,
హైదరాబాద్.

గౌరవనీయ సంపాదకులకు,

పాఠ్య పుస్తకముల కొరత గురించి మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాము. 7 నుండి 10వ తరగతి పాఠ్యపుస్తకాల కొరకు మేము ఏ పుస్తకాల దుకాణానికి వెళ్ళినా, వాళ్ళు స్టాకు లేదనీ, 15 రోజుల్లో లేదా నెలరోజులు పుస్తకాలు రావడానికి సమయం పడుతుందనీ అంటున్నారు.

నకిలీ పాఠ్య పుస్తకాలు మార్కెట్‌లోకి వచ్చినా వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. పాఠ్య పుస్తకాల విషయంలో ప్రభుత్వం విజ్ఞతతో వ్యవహరించట్లేదు. నకిలీ పుస్తకాలను మార్కెట్లోకి రానివ్వడం లేదు, అలాగని ప్రభుత్వం అవసరానికి తగినన్ని పుస్తకాలు సరఫరా చెయ్యట్లేదు. ప్రైవేటు ప్రచురణ కర్తలకు పాఠ్య పుస్తకాలు ముద్రించి బజారులో సులభంగా సరఫరా చేసేందుకు కూడా ప్రభుత్వం అంగీకరించట్లేదు.

దీనికి పరిష్కారం ఏమిటో మాకు అర్థం కావట్లేదు. అందువల్ల పాఠ్యపుస్తకముల కొరత వల్ల యేర్పడుతున్న పరిణామాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళి సకాలంలో పరిష్కారాన్ని కనుగొనవలసిందిగా వేగిరపరుస్తారని ఆశిస్తున్నాం. పాఠశాలలు తెరిచి మూడు నెలలవుతున్నా విద్యార్థులు పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు లేకుండా వెడుతున్నారంటే యింతకన్నా అవమానం, సిగ్గుపడాల్సిన విషయం వుంటుందా ?

అందువల్ల మా ఆవేదనకు మీ నిర్వచనాన్ని కూడా జోడించి, మీ వార్తా పత్రికలో ప్రత్యేక శీర్షికలో ప్రచురించి అందరి దృష్టికీ తీసుకొస్తారని ఆశిస్తున్నాం.

ధన్యవాదాలు

ఇట్లు
మీ విశ్వసనీయ
ఎస్. సురేష్, వి. ప్రకాష్
వై. చరణ్‌రాజ్, షేక్. భాషా
పదవ తరగతి.

**End of Preview.**

**Rest of the book can be read @**

[http://kinige.com/book/Medaduku+Padunu+Student+Letter+Writing](http://kinige.com/book/Medaduku+Padunu+Student+Letter+Writing)

* * *